# హద్దు మీరుతున్న ప్రైవేట్ స్కూల్స్..!

## కనుమ రోజున పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు.. ఆందోళన వ్యక్తం చేస్తున్న పేరెంట్స్

సిటీబ్యూరో, జనవరి 13 ( నమస్తే తెలంగాణ ) : నగరంలో కొన్ని ప్రైవేట్ స్కూల్స్ హద్దు దాటుతున్నాయి. విద్యా శాఖ నిబంధనలు తమకేమీ వర్తించవంటూ చెలరేగిపోతున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన సెలవుల ప్రణాళికలను పాటించకుండా పెడ చెవిన పెడుతున్నాయి. కనుమ పండగ రోజున కూడా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడానికి కొన్ని పాఠశాలలు సిద్ధమయ్యాయంటే వాటి పైశాచికత్వం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఉప్పల్, సికింద్రాబాద్, దిల్‌సుఖ్‌నగర్, తదితర ప్రాంతాల్లోని స్కూల్స్.. ముఖ్యంగా ఐసీఎస్ఈ, ఇంటర్నేషనల్ స్కూల్స్ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. రాష్ట్ర విద్యాశాఖతో సంబంధం లేదన్నట్టుగా బాహటంగానే ప్రకటిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ మాత్రం తమకేమీ తెలియదన్నట్టు వ్యవహరిస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పాఠశాలలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తుంది. ముఖ్యంగా ఉప్పల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాల కనుమ రోజున పరీక్ష నిర్వహిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. పండుగ రోజు పరీక్షలు ఎలా నిర్వహిస్తారంటూ తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే.. తమ ఇష్టానుసారంగా నిర్వహిస్తామని.. మీకు ఇష్టం లేకుంటే అడ్మిషన్ రద్దు చేసుకోవచ్చని బెదిరిస్తున్నారు. మరో ప్రైవేట్ స్కూల్ సంక్రాంతి సెలవులు కేవలం రెండు రోజులు మాత్రమే ప్రకటించాయి. కనుమ నుంచి పాఠశాలలు ప్రారంభమనే సందేశాలు పంపించాయి. ఇదేంటని అడిగితే క్రిస్మస్‌కు పది రోజుల వరకు సెలవులు ఇచ్చాం కాబట్టి.. ఈ సారి ఇంతేనని యాజమాన్యం చెబుతుందని తల్లిండ్రులు ఆరోపిస్తున్నారు. వీటిపై జిల్లా విద్యా శాఖాధికారికి ఫిర్యాదులు సైతం చేసినట్టు పేర్కొన్నారు. ప్రభుత్వం 11 నుంచి 17 వరకు సెలవులు ప్రకటిస్తే వీటిని కొన్ని స్కూల్స్ పట్టించుకోకపోవడం బాధాకరం. మరికొన్ని పాఠశాలల్లో కొందరు విద్యార్థులు అయ్యప్ప మాల ధరించినందుకుగాను ఆ విద్యార్థులను తరగతి గదిలోకి అనుమతించకుండా ఇంటికి పంపించిన సంఘటనలు ఉన్నాయి. వీటిన్నింటిపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు.












# ముమ్మర పెట్రోలింగ్‌తో నేరాలకు చెక్..!

## సంక్రాంతికి ఊరెళ్లిన ప్రజలు.. గత ఏడాది నేరాలు పెరగడంతో ఆందోళన

## మేమున్నామని ధైర్యం చెబుతున్న పోలీసులు

సిటీబ్యూరో, జనవరి 13 (నమస్తే తెలంగాణ): సంక్రాంతి పండుగకు ఊరెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల అయిన ఘటనలు గత ఏడాది చోటు చేసుకోవడంతో ఈ ఏడాది అలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది సంక్రాంతికి దొంగతనాల ఘటనలు జరగకుండా ఉండాలంటే ఏమి చేయాలి, ఇన్సిడెంట్ ఫ్రీగా ఈ సంక్రాంతి పండుగ జరిగేందుకు క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉన్నతాధికారులు ఇప్పటికే దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా శివారు ప్రాంతాలనే దొంగలు టార్గెట్ చేసే అవకాశాలుంటాయి. ఈ నేపథ్యంలోనే శివారు ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని ఆయా ఠాణాల ఎస్‌హెచ్‌ఓలకు ఆదేశాలు అందాయి. బీఆర్ఎస్ హయాంలో ఇండ్లకు తాళం వేసి ఎలాంటి అపోహలు లేకుండా పండుగలకు నగరవాసులు ఉరెళ్లేవారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ఏడాది నేరాలు భారీగా పెరగడం, పెట్రోలింగ్ వ్యవస్థ అస్తవ్యస్తం కావడంతో టు పాత నేరస్థులు మళ్లీ దొంగతనాల బాటపడుతుండడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని వాతావరణం తిరిగి వచ్చిందనే ఆందోళన నెలకొంది. దీంతో ఈ ఏడాది సం కాంత్రి పండుగకు ఉరెళ్లేవారు చాలామంది కుటుంబ సమేతకంగా కాకుండా, ఇంట్లో ఎవరో ఒకరు ఉండేలా చూసుకున్నారు.

### జాగ్రత్తలు తీసుకోవాలి..

ఇప్పటికే ట్రై పోలీస్ కమిషనరేట్లలోని పోలీసులు పండుగకు ఊరేళ్ల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ధైర్యంగా ఉండాలంటూ పలు సూచనలు చేశారు. మేమున్నామనే భరోసాను కల్పించారు. అయితే గత ఏడాది క్రైమ్ రేట్ పెరగడంతో ప్రజలు భయం వీడడం లేదనే విమర్శలు వస్తున్నాయి. పోలీసులు జాగ్రత్తలు చెప్పినా, మన జాగ్రత్తలో మనం ఉండాలనే ఆలోచనలో కొందరు ఉండగా, పోలీసులు చూసుకుంటారనే ధోరణిలో మరికొందరు ఉన్నారు. పండుగలతో సంబంధం లేకుండా ట్రై పోలీస్ కమిషనరేట్లలో దొంగలు గత ఏడాది చెలరేగిపోయారు. ధార్ గ్యాంగ్, చడ్డీ, చుడీదార్ గ్యాంగ్‌లు హాల్‌చల్ చేశాయి. దీంతో ఇంటికి తాళం వేసి వెళ్లేందుకు కొందరు భయపడుతూ ఇంట్లో మేముంటాం, మీ రు వెళ్లండంటూ చర్చించుకొని కుటుంబ సభ్యులు నిర్ణయం తీసుకుం టున్నారు.

### విజిబుల్ పోలీసింగ్‌తోనే...

విజిబుల్ పోలీసింగ్‌తోనే నేరాలకు చెక్‌పెట్టవచ్చని ట్రై పోలీస్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలోని పోలీసులకు పెట్రోలింగ్‌పై దృష్టి పెట్టాలని సూచనలు చేశారు. పాత నేరస్థుల కదలికలను కనిపెడుతుండాలని, బాధితులు తమ స్వగ్రామాల నుంచి తిరిగి వచ్చిన తరువాతే ఎక్కడైనా దొంగతనాలు జరిగితే బయటకు వస్తాయి. అయితే గ్రామాలకు వెళ్లిన వారు ధైర్యంగా ఉంటూ సంతోషంగా పండుగలు చేసుకోవాలంటే పోలీసులు విస్తృతమైన ఏర్పాట్లు చేసుకొని విధుల్లో పెట్రోలింగ్ నిర్వహించాల్సిన అవసరముంది. ఈ సంక్రాంతి పండుగకు ఒక్క దొంగతనం ఘటన కూడా జరగకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయి పోలీసులకు దిశా నిర్దేశం చేశారు.



సంక్రాంతి పండుగకు నగరం నుంచి పెద్ద ఎత్తున స్వగ్రామాలకు తరలివెళ్తున్నారు. ఈక్రమంలో సోమవారం ప్రయాణికులు భారీగా రావడంతో ఉప్పల్ చౌరస్తా రద్దీగా మారింది...

# ముగిసిన ఉద్యాన్ ఉత్సవ్..

## బొల్లారం రాష్ట్రపతి నిలయంలో 12 రోజులపాటు వేడుకలు.. సందర్శించిన సుమారు 1.30లక్షల మంది



ఉద్యాన్ ఉత్సవ్ ముగింపు వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, నిలయం అధికారిణి రజినీ ప్రియ, సిబ్బంది

బొల్లారం, జనవరి 13: బొల్లారం రాష్ట్రపతి నిలయంలో పుష్పాలు, ఉద్యానవనాల వేడుకగా నిర్వహించే ఉద్యాన్ ఉత్సవ్ వేడుకలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్, ఐపీఓస్ డైరెక్టర్ జనరల్ మేనేజ్ డాక్టర్ ప్రశాంత్, ఫార్మర్స్ వెల్ఫేర్ భరత్ భూషణ్, డిప్యూటీ సెక్రటరీ రాష్ట్రపతి భవన్ జస్బీర్ సింగ్, వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రజాపతి హాజరయ్యారు. జనవరి 2న ప్రారంభమైన ఉద్యాన్ ఉత్సవ్ భారతదేశంలోని అద్భుతమైన వృక్షశాస్త్ర వైవిధ్యాన్ని ప్రదర్శించడంతోపాటు విభిన్నమైన పూలు, మొక్కలు, చెట్ల సేకరణను ప్రదర్శించింది. ఈ సందర్భంగా నిలయం అధికారి రజినీ ప్రియ మాట్లాడుతూ.. వార్షిక సంప్రదాయంలో భాగంగా జరిగిన 12 రోజుల ఉద్యాన్ ఉత్సవ్‌లో ఉద్యానవన నిపుణులు, ప్రకృతి ఔత్సాహికులు, సందర్శకులు, పాఠశాలల విద్యార్థులతో కలిపి సుమారు ఒక లక్ష ముప్పై వేల మంది సందర్శించినట్లుగా తెలిపారు. అనంతరం వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు ఎగ్జిబిటర్లు, వాలంటీర్లు, వివిధ సమూహల కళాకారులకు, సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. స్కాలర్ గౌడ్ లు, రాష్ట్రపతి నిలయం డీఈఓలు, ఎన్‌సీసీ వాలంటీర్లు, వైద్య ఆరోగ్య సంరక్షణ సిబ్బంది ఉద్యాన్ ఉత్సవ్‌లో అందించిన సేవలకు నిలయం అధికారిణి రజినీ ప్రియ కృతజ్ఞతలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత కుమారి, ఈరప్ప కుంబార్, మనోజ్ జాన్, నిలయం సిబ్బంది పాల్గొన్నారు.



ఉత్సవ్‌లో సాంస్కృతిక కళాకారుల ప్రదర్శన ..

# ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి రవాణా..

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో 6 కిలోలు పట్టివేత.. నిందితుడు అరెస్ట్



సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న రైల్వే డీఎస్పీ ఎస్ఎన్ జావెద్, రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్

మారేడ్‌పల్లి, జనవరి 13: ఒడిశా బరంపూర్ నుంచి మహారాష్ట్రలోని దాదర్ వరకు రైల్లో అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర గంజాయి ముఠా సభ్యుల్లో ఒకరిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి రూ.1.50లక్షల విలువ చేసే 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రైల్వే పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైల్వే డీఎస్పీ ఎస్ఎన్ జావెద్, రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్‌లు వివరాలు వెల్లడించారు. పశ్చిమ బెంగాల్ ప్రాంతానికి చెందిన ఎస్‌కే ఖోడాబాక్స్ భవన నిర్మాణ కార్మికుడు. జీవనోపాధి నిమిత్తం ఒడిశాకు వెళ్లాడు. అక్కడ అదే ప్రాంతానికి చెందిన అలీఖాన్, మహారాష్ట్రకు చెందిన జాయ్‌లు పరిచయం అయ్యారు. అప్పటికే అలీఖాన్ గంజాయిని అక్రమంగా సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఇందులో భాగం గా ఈ నెల 12న అలీఖాన్, జాయ్‌లు బరంపూర్‌లో 6 కిలోల గంజాయిని కొనుగోలు చేశారు. వీటిని సరఫరా చేసే బాధ్యతను ఖోడాబాక్స్‌కు అప్పగించారు. దీంతో అతను గంజాయి తీసుకొని బరంపూర్ రైల్వే స్టేషన్‌లో రైలు ఎక్కి ఈ నెల 13న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. ప్లాట్ ఫారం – 7 లో మహారాష్ట్రకు వెళ్లేందుకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలు కోసం ఎదురుచూస్తున్నాడు. అప్పటికే ప్లాట్ ఫారంపై తనిఖీలు నిర్వహిస్తున్న ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు అతని బ్యాగ్ తనిఖీ చేయగా అందులో గంజాయి ఉండగా.. వెంటనే అదుపులో కి తీసుకున్నారు. సమావేశంలో ఎస్ఐ రమేశ్ , సిబ్బంది హరిలాల్, భవానీ శంకర్, కరుణమూర్తి, గోవింద రాజులు, తదితరులు పాల్గొన్నారు.



# చిరుత కాదు ..జంగం పిల్లి

## సీసీ పుటేజీ ఆధారంగా తేల్చిన అధికారులు

వ్యవసాయ యూనివర్సిటీ, జనవరి 13 : వారం రోజులుగా చిరుత సంచారం వార్తకు తెరపడింది. సోమవారం సీసీ పుటేజీ ఆధారంగా అది జంగం పిల్లిగా తేల్చేశారు. రాజేంద్రనగర్ ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వారం రోజులుగా చిరుత సంచరిస్తోందని సామాజిక మాధ్యమాల్లో రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దీంతో విశ్వవిద్యాలయం సెక్యూరిటీ సిబ్బంది , స్థానిక పోలీసులు, అటవీ శాఖ అధికారులు కలిసి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో చిరుత ఆనవాల కోసం దాదాపు నాలుగు గంటల పాటు క్షుణ్ణంగా పరిశీలించినా ఎక్కడ కూడా పాదముద్రలు , ఇతర ఆనవాళ్లు లభ్యం కాలేదు. దీంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి.. పుటేజీలను పరిశీలించి.. అది జంగం పిల్లి అని తేల్చారని విశ్వవిద్యాలయం సెక్యూరిటీ ఆఫీసర్ డా. హుస్సేన్ తెలిపారు. ఇక సమీప ప్రజలు, విశ్వవిద్యాలయం విద్యార్థులు దిగులు చెందవద్దని , అవసరమైతే రాత్రి అంతా నిఘా , పర్యవేక్షణ ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యార్థులు రాత్రివేళలో రోడ్లపై తిరగవద్దని సూచించారు.

# ప్రేమ పేరుతో వల.. మూడు పెండ్లిళ్లు

## రెండో భార్య ఫిర్యాదుతో నిందితుడు అరెస్ట్



నిందితుడు లక్ష్మణరావు

జవహర్‌నగర్, జనవరి 13: యువతులకు మాయమాటలతో వల వేస్తాడు.. ఆ తర్వాత ప్రేమిస్తున్నానని పెండ్లి చేసుకుంటాడు.. కొన్ని రోజుల తర్వాత దూరంగా ఉంటాడు. ఇలా మూడు పెండ్లిళ్లు చేసుకుని తప్పించుకు తిరుగుతున్న నిత్య పెండ్లి కొడుకును జవహర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేష న్, అంబేద్కర్‌నగర్ గబ్బిబాల్‌పేట్‌లో లక్ష్మణరావు(34) ఉంటూ.. ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. 2014లో బంధువుల అమ్మా యి అనూషనులో వివాహం చేసుకున్నాడు. ఆమెతో మనస్పర్థల కారణంగా దూ రంగా ఉంటున్నాడు. ఈ క్రమంలో బాలాజీనగర్‌కు చెందిన లీలావతి(25)ని ప్రేమిస్తున్నానని చెప్పి మెదక్ చర్చిలో 2021లో వివాహం చేసుకున్నాడు. లీలావతికి 2022లో గాంధీ దవాఖానలో బాబు పుట్టాడు. అప్పటి నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. ఇటీవల లక్ష్మణరావు మల్కాజిగిరిలో ఉంటున్నాడని లీలావతి కుటుంబ సభ్యులు తెలుసుకుని నిలదీయగా... మరో మహిళ శబరిని వివాహం చేసుకున్నానని చెప్పాడు. దీంతో కంగుతిన్న లీలావతి..ఒకరికి తెలియకుండా మరొకరిని మోసం చేస్తూ ముగ్గురిని వివాహం చేసుకున్న లక్ష్మణరావుపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితుడు లక్ష్మణరావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

శామీర్‌పేట, జనవరి 13 : ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా రామాయంపేట్‌కు చెందిన చాకలి ప్రసాద్(26) తూంకుంటకు వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. స్థానిక హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్నాడు. అయితే.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై.. పెట్రోల్ బంక్ పరిసరాల్లోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# భోగి రోజు విషాదం ..

## విద్యుత్‌ఘాతానికి గురై డ్రైవర్ మృతి

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 13: భోగి పండుగ రోజు డీసీఎం డ్రైవర్ విద్యుత్‌ఘాతానికి గురై మృతి చెందాడు. ఈ సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రంలోని కేఎస్ఆర్‌టీసీ కాలనీకి చెందిన మిర్జా అసద్ బేగ్(54) డ్రైవర్. ఇతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సోమవారం ఉదయం డీసీఎం (టీఎస్09యూసీ1317)లో స్క్రాబ్‌ను తీసుకొని వచ్చాడు. కాటేదాన్ ప్రాంతంలోని ఓ పరిశ్రమలో అన్‌లోడ్ చేయాల్సి ఉండగా సదరు యజమాని కాసేపు ఆగాలని సూచించాడు. దీంతో కాటేదాన్ ప్రాంతంలోని రహదారి పక్కన డీసీఎంను పార్కు చేస్తున్నాడు. పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో డీసీఎం డోర్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. భారీగా మంటలు చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# గేమ్ ఛేంజర్ పైరసీ అవుతుందంటూ సైబర్‌క్రైమ్‌లో ఫిర్యాదు

సిటీబ్యూరో, జనవరి 13 (నమస్తే తెలంగాణ): గేమ్ ఛేంజర్ మూవీని కొందరు పైరసీ చేస్తున్నారంటూ చిత్రం యూనిట్ సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ సినిమాకు సంబంధించిన కొన్ని సీన్‌లు కట్‌చేసి ఆయా లింక్‌లను సోషల్‌మీడియాలో పోస్టు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. శంకర్ దర్శకత్వంలో రామ్‌చరణ్ హీరోగా వచ్చిన గేమ్ ఛేంజర్ సినిమా ఈ నెల 10న విడుదలైన విషయం తెలిసిందే. ఈ సినిమాను పైరసీ చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేస్తున్నామని సైబర్‌క్రైమ్ ఏసీపీ శివమారుతీ తెలిపారు.

# నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యంపై ఆబ్కారీ డేగ కన్ను

సిటీబ్యూరో, జనవరి 13 (నమస్తే తెలంగాణ): సంక్రాంతి పండుగ సందర్భంగా నగరంలో నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్(ఎన్‌డీపీఎల్)పై ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు డేగ కన్ను పెట్టారు. గత కొన్ని రోజులుగా గోవా, హరియాణ, కర్ణాటక, తదితర ప్రాంతాల నుంచి నగరానికి పెద్ద ఎత్తున మద్యం సరఫరా అవుతున్న విషయం తెలిసిందే. దీనిపై నిఘా పెట్టిన అధికారులు తనిఖీలు ముమ్మరం చేసి.. ఇప్పటికే లక్షల రూపాయల విలువ చేసే ఎన్‌డీపీఎల్ మద్యంను పట్టుకున్నారు. అయితే సంక్రాంతి పండుగ నేపథ్యంలో పెద్ద ఎత్తున మద్యం వినియోగం జరుగుతుంది. దీనిని ఆసరాగా చేసుకుని మద్యం మాఫియాలు ఇతర ప్రాంతాలకు చెందిన ఎన్‌డీపీఎల్ మద్యంను నగరానికి సరఫరా చేసి ప్రభుత్వ ఖజానాకు గండికొట్టే ప్రయత్నం చేయకుండా పటిష్ట నిఘా పెట్టినట్లు ఆబ్కారీ అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రైళ్లు, ఆర్‌టీసీ, ప్రైవేటు ట్రావెల్ బస్సులను విస్తృతంగా తనిఖీ చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి యూనిట్లకు చెందిన అధికారులతోపాటు ఎస్‌టీఎఫ్, డీటీఎఫ్ బృందాలను రంగంలోకి దింపామని అధికారులు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో 8 ప్రత్యేక బృందాలు విధులు నిర్వర్తిస్తున్నట్లు వివరించారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

### ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085.
NT-326945

### GOLD FINANCE



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-326616

### OLD AGE HOME



★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990.
NT-326937

### TOURS & TRAVELS



★మహాదేవ టూర్స్: 25/01–కర్ణాటక; 18/02–కాశీ; 14/03–ముక్తినాథ్; 04/05–చార్‌ధామ్, 07/05–దో ధామ్, సరస్వతి పుష్కరాలు @ 9676637578, 9908844377.
NT-326634

### BUSINESS OFFER

★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332.
NT-337722

★(అత్తాపూర్) 2 లక్షలు పెట్టుబడి పెట్టగలిగే సూపర్ స్టాకిస్ట్ కావలెను. క్రింద నెంబర్‌కు వాట్సాప్‌లో మెసేజ్ చేయండి: 9652438769.
NT-337730

### PROPERTY FOR SALE

★Premium Land for Sale at Rajabollaram (V), Medchal (M). Suitable for Warehouse/Other Business, Surrounded by Warehouses, Furniture, Biscuit, Electronics & Detergent Manufacturing Factories, Next to 40 Feet Road. Land Area: 7 Acres, Price: 3.4 Crore per Acre. Contact: 9000630300. Key Distance: Medchal Checkpost: 9 Kms., Genome Valley: 14 Kms., Medchal Metro Station: 9 Kms., Shamirpet Metro Station: 10 Kms. & Karimnagar Highway: 4 Kms.
NT-07816

### PLOTS & LANDS FOR SALE

★చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు ''ఓపెన్ ప్లాట్లు'' మరియు ''వ్యవసాయ భూములు'' అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940.
NT-337725

### PLOT FOR SALE



★సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596.
NT-326638

★సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598.
NT-337373

★Bhongiri Yellamma Temple Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146.
NT-326617

★Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477.
NT-326920

★శ్రీ బాలాజీ రెసిడెన్సీ @ కేశంపేట, షాద్‌నగర్ DTCP & RERA Aprvd. లేఔట్ Plots గజం @ 10,666/– (పండుగ ఆఫర్: నెలకు 20 వేల EMIతో 50 నెలలు). 9949695027.
NT-326927

★JB's INFRA PROJECTS offering Highway Facing HMDA, DTCP Plots Kongarakalan, Ibrahimpatnam, Mall, Choutuppal. Bank Loan avilable. Call for more details: 9985247475.
NT-338993

### HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ|| డె|| స్పాట్ రిజి|| విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899.
NT-337776

### LAND FOR SALE

★మన తెలంగాణలో కొల్లాపూర్–తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716.
NT-337362

### FLAT FOR SALE



★2 BHK, 900 Sft. @ 45 Lks* F.No. 203, Car Parking, R.No. 9, VT Colony, *Saroornagar, Hyd*. Ph: 8374413247.
NT-337784

### WANTED




★సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు అంబులెన్స్ మరియు కారు నడుపుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు. PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు. 9154638558.
NT-327501

### CHANGE OF NAME

★I, CHILUMULA LATHA, W/o. Chilumula Narsi Reddy, R/o. Villa No. 77, Meenakshi Bamboos, Gachibowli, Hyderabad, T.S. After Marriage Changed Name from PISATHI SWAROOPA to CHILUMULA LATHA. I hereby declare that P.SWAROOPA and PISATHI SWAROOPA and CHILUMULA LATHA as SWAROOPA four Names belong to one and the same person, i.e., me only. Now I've Changed My Name to CHILUMULA LATHA for all purposes.
NT-327454

★I, VEDATI VEENA PRADEEPTHI, D/o. Vedati Raghupathi, Resident of 4-187/1, Plot 13, Road 2, Satya Sai Nagar Colony, Jillelguda, Meerpet-500 097. Change My Name from GAURI VEENA PRADEEPTHI to VEDATI VEENA PRADEEPTHI for all purposes.
NT-337789

### LOST

★I, RAMA KRISHNA REDDY, S/o. Bakka Reddy, R/o. H.No. 12-11-1390/46, Boudha Nagar, Warasiguda, Secunderabad, Telangana have Lost My Original Passport bearing No: E6950473, Date of Issue: 21-11-2003, while travelling on My Bike Activa carrying one file on 11-12-2024 at about 11.00 A.M. fro My Residence to Bansilalpet for purchasing Electrical Tools. If anybody found, please: 9866307643.
NT-99547

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
: 9182777126
: 9182777204
: 9182777205